# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది 25.09.2018 (మంగళవారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXIX /76/2018 తేది: 20.09.2018

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు మరియు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 29-35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18-26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 28-37 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

**వరి**

- నల్గొండ, ఖమ్మం మరియు నిజామాబాద్ జిల్లాలో లద్దె పురుగు (Cut Worm) ఆశించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో తాటాకు తెగులు, కాండంతొలుచు మరియు ఆకు ముడత పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు మరియు తెగులు గమనించినట్లయితే, నివారణకు

  **తాటాకు తెగులు**

  – 2 మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా ప్రొఫినోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **కాండంతొలుచు పురుగు**

  – 8 కిలోల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4G గుళికలను ఎకరా పొలంలో వేసుకోవాలి.

  **ఆకు ముడత**

  – 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- నిజామాబాద్ మరియు మెదక్ జిల్లాలో వరిలో సుడిదోమ గమనించడమైనది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులో సుడిదోమ ఉధృతి పెరిగే సూచనలున్నాయి. దోమ ఉధృతిని బట్టి ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా బుప్రోఫెజిన్ 1.6 మి.లీ. మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,

- విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 12 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
- ఎమమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా థైమేమిథాక్సాన్ 9.5% + లానుసైహలోత్రిన్ 12.6% - 0.5మి.లీ. లేదా క్లోరాన్‌ట్రినిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**వేరుశనగ**

- నీటిపారుదల క్రింద రబీ వేరుశను విత్తుకోవలెను.

**ప్రత్తి**

- ప్రస్తత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో తామర పురుగులు మరియు తెల్ల దోమ ఆశించడమైనది. నివారణకు,

  **తామర పురుగులు**

  - 2 మి.లీ. ఫిప్రోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **తెల్ల దోమ**

  - 2 మి.లీ. ట్రైజోఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పచ్చ దోమ ఉధృతి గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 0.3 గ్రా. ఫ్లోనికామిడ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో రాత్రి చలి వాతావరణం వలన బూజు తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు ఆశించడం గమనించినచో నివారణకు 3 గ్రా. నీటిలో కరిగే గంధకం మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో గులాబి రంగు పురుగు గమనించడమైనది. పురుగు ఉధృతిని గమనిస్తు నివారణ చర్యలు చేపట్టాలి
  - పొలంలో ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలు అమర్చి పురుగు ఉనికిని గమనించాలి.
  - పొలంలో ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలు అమర్చి తల్లి పురుగులను అరికట్టాలి.
  - లింగాకర్షక బుట్టలలో వరుసగా మూడు రోజులు తల్లి పురుగులను గమనించినచో పురుగు నివారణకు, ప్రోఫినోఫాస్ 2.0 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ఆముదం**

- ఆముదం పంటపై దాసరి పురుగు ఆశించడం గమనించడమైనది. పురుగు ఉధృతిని గమనిస్తూ సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలి.
  - పొలంలో ఎకరాకు 8-10 పక్షి స్థావరాలను అమర్చాలి.
  - దాసరి పురుగు మొదటి దశలో పరాన్న జీవులకు హాని చేయని వేపనూనె 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా పిచికారి చేయాలి.
  - పొలంలో దాసరి పురుగును ఆశించే మైక్రోప్లైటిస్ పరాన్న జీవి ఉనికిని గమనించాలి. పరాన్న జీవి ఆశించినచో ఏ విధమైన పురుగు మందులు పిచికారి చేయరాదు.
  - పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.5 గ్రా, థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే సూచనలున్నాయి.  నివారణకు 2మి.లీ. ఫిప్రొనిల్ లేదా 0.3 గ్రా థయోమిథాక్సిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో ఆకుమాడు తెగులు సోకుటకు అనుకూలము. **తెగులు నివారణకు 2.5 గ్రా. మ్యంకోజేట్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901